## [CB-B302]

## AT THE END OF THIRD SEMESTER (CBCS PATTERN) EXAMINATION

## TELUGU-III

## COMMON FOR B.A, B.A(PHIL), B.SC, B.COM(G), B.COM(V), B.B.A, B.C.A, B.SC(F.T)

*(From the Admitted Batch of 2015-16)*

**Time : 3 Hours** **Maximum : 75 Marks**

### భాగం - అ

I. ఈ క్రింది వాటిలో **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి? (5×5=25)

1. క్రింది పద్యానికి భావం రాయండి.

“కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వారేరీ సిరి మూట గట్టుకొని పోవం జాలిరే భూమిపైఁ
బేరైనం గలదే శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశ:కాములై
యీరే కోర్కులు వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా!”

2. కింది వాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి.

(అ) “ఇంతింతై వటుఁడింతయై .... ... ... బ్రహ్మాండాంత సంవర్ధియై”

(ఆ) “సజ్జిత దానధర్మ గుణచారు విచారుఁడు ... ... ... రాజ్యము సేయు చుండఁగన్”.

3. కింది ప్రశ్నలకు ఒక మాటలో గానీ, ఒక వాక్యంలో గానీ సమాధానం రాయండి.

(అ) ‘మిశ్రమంజరి’ ని ఎవరు రచించారు?

(ఆ) ‘శాలివాహన విజయం’ పాఠ్యభాగం ఏ కావ్యంలోది?

(ఇ) పోతన గురువు ఎవరు?

(ఈ) 'హరిజన శతకం' మకుటం ఏమిటి?

(ఉ) తొలి తెలుగు శాసనం పేరు ఏమిటి?

4. దృష్టాంతాలంకారాన్ని లక్ష్యలక్షణాలతో వివరించండి.

5. కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించి లక్షణ సమన్వయాలను వ్రాయండి.

"ధాత్రిని హాలికునకును సు
క్షేత్రము బీజములు లెస్సచేకుఱు భంగిం
జిత్రముగ దాత కీవియు
భాత్రము సమకూఱునట్టి భాగ్యము గలదే".

6. 'తేటగీతి' పద్య లక్షణాలను సోదాహరణంగా వివరించండి.

7. కింది పద్య పాదానికి ఛందస్సును గుర్తించి గణవిభజన చేసి యతిప్రాసలను గుర్తించండి.

"అర్జునిమూర్తి సర్వకళలందు ౘ బ్రవీణుఁడు సంగరస్థలిం"...

8. కింది వాటిలో ఒక అంశానికి సంక్షిప్త వ్యాసం రాయండి.

(అ) యువతకు వివేకానందుని సందేశం

(ఆ) ప్రకృతి విపత్తులు – నివారణ మార్గాలు

**భాగము – ఆ**

II. కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను వ్రాయండి. **(5×10=50)**

9. (అ) బలి చక్రవర్తి పాత్రను పోతన చిత్రించిన విధాన్ని వివరించండి. **(10)**

**(లేదా)**

(ఆ) 'శాలివాహన విజయం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

10. (అ) 'హరిజన శతకం' లో కవి బోధించిన అంశాలు ఏవి? (10)

(లేదా)

(ఆ) రాయప్రోలు వర్ణించిన 'సంక్రాంతి సంబరము' లోని విశేషాలను వివరించండి.

11. (అ) తెలుగు భాషా వైశిష్ట్యాన్ని వివరించండి. (10)

(లేదా)

(ఆ) వ్యక్తిత్వ వికాస కారకాలను విశదీకరించండి.

12. కింది వాటిలో **రెండు** వాక్యాలకు సంధర్భసహిత వ్యాఖ్యలను రాయండి. (2×5=10)

(అ) వలదీ దానము గీనముం బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా!

(ఆ) మునిసేయు తపంబునకు కీడు సేయగ వలయున్.

(ఇ) చీకు చింతలేక చిరజీవులైరయా.

(ఈ) అందగించెను పల్లెలున్

13. కింది వాటిలో **రెండు** ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలను రాయండి. (2×5 = 10)

(అ) వామనుని విశ్వరూప వర్ణనం

(ఆ) శాలివాహన విజయంలోని రౌద్రసముద్ర వర్ణనం

(ఇ) కుసుమ ధర్మన్న వర్ణించిన కృతయుగ జీవనం

(ఈ) రాయప్రోలు వర్ణించిన సంక్రాంతి శోభ.